GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 20- 8-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

నల్లగొండ




నల్లగొండలో వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్



రూపారెడ్డి
(మృతురాలు)

# విద్యార్థులే హంతకులు!

## ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకేసులో వీడిన మిస్టరీ

- మదలించిందనే కక్షతోనే కడతెచ్చారు
- నిందితులు ఇద్దరూ అరెస్టు
- రూ.1.54 లక్షల నగదు, కత్తి, ఐఫోన్, సెల్ ఫోన్లు స్వాధీనం
- నల్లగొండలో వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ, (క్రైమ్ మిర్రర్): ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా సంచలనం రేకెత్తించిన కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ సూల్ ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డి దారుణ హత్య కేసును పోలీసులు ఛేదించారు. పాఠాలు బోధించే టీచర్‌పై ఇద్దరు పదో తరగతి విద్యార్థులు కక్ష పెంచుకొని డబ్బు కోసం పక్కా ప్రణాళికతో హత్యకు పాల్పడినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. హత్య కు ముందు రూపారెడ్డి బాబూ..అన్న ఒక్క మా టే కేసులో కీలక ఆధారమైంది. హత్యకు ముందు రూపారెడ్డి తన చిన్నమ్మతో ఫోన్‌లో మాట్లాడుతుండగా చివరిగా బాబూ అని అన్నారు.

### ఎలా జరిగింది?

ఆగస్టు 13న రాత్రి విధులపై ఉన్న రూపారెడ్డిని పాఠశాల హాస్టల్ ప్రాంగణంలో ఇద్దరు విద్యార్థులు కత్తితో దాడి చేసి, పరారయ్యారు. గంభీరంగా గాయపడిన ఆమెను ఆసుపత్రికే తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

### విచారణ ఎలా జలగింది?

సీసీ కేమెరాల ఫుటేజ్, విద్యార్థుల మొబైల్ లోకేషన్, సాంకేతిక ఆధారాలు, సూచనల ఆధారంగా పోలీసు బృందాలు విచారణ వేగవంతం చేనాయి. సందేహితులుగా ఉన్న ఇద్దరు విద్యార్థులను ఆదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, నేరాన్ని అంగీకవించారు.

### స్వాధీనం చేసుకున్నవి

నిందితుల పద్ద నుండి పోలీసులు రూ.1.54 లక్షల, సొత్వ, టపయోగించిన కత్తి, ఒక ఐఫోన్, రెండు ఇతర సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇవన్నీ హత్యకు ముందు, తరువాత వినియోగించినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

“ విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాట కావాలి.. కానే కాదు నేరాల బాట పడకూడదు. – ఎస్పీ శరత్ చంద్ర పవార్

# సిద్దిపేట జిల్లాలో విషాదం.. బావిలోకి దూసుకెళ్లిన కారు నలుగురు మృతి

జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి(ఔవశ్రీశ్రీ) దూసుకెళ్లిన ప్రమాదంలో( ఝుతీ ఖఏఏఅసవత్) ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈవిషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మండలంలోని బలవంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు (30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్ష్ (4), కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా బుధవారం అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి బావిలో పడిపోయారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో బావిలో నుంచి కారును, నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందడంతో బలవంతాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అక్రమ ఇసుక తరలింపుపై పోలీసుల నిఘా.. టిప్పర్ పట్టివేత




క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి : అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. బుధవారం తెల్లవారుజామున దాసర్లపల్లి గ్రామ శివారు ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను టిప్పర్‌లో తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు  రఘుపతిపేట గ్రామ శివారులో పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం టిప్పర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలించడం, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై నిఘా కొనసాగుతుందని, అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వాహనాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు సంబంధిత శాఖల అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థులే హంతకులు!

తర్వాత ఫోన్ స్విచ్చాఫ్ కావడంతో ఆమె ఎవరిని ఉద్దేశించి ఆ మాట అన్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపా రు. ఈమేరకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం విలేకరుల సమావేశంలో హత్యకు సం బంధించిన వివరాలు వెల్లడించారు. ఎస్పీ ఈ కేసును సవాల్‌గా తీసుకొని దేవరకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పా టు చేశారు. హత్య జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని కోణాల్లో విచారణ చేపట్టాలని ప్రత్యేక బృందాలను ఆదేశించారు. కేసు దర్యాప్తులో భాగంగా ఫోరెన్సిక్ ఆధారాలు, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్వాడ్, సీసీ కెమెరా ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాలు, పాత నేరస్తుల వివరాలు, అనుమానితుల కదలికలు, రౌడీషీటర్ల వెరిఫికేషన్ తదితర అంశాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక బృందాల ద్వారా పరిశీలించారు. హత్య జరిగిన ప్రదేశంతోపాటు పరిసర ప్రాంతాల్లో సుమారు 30 కిలోమీటర్ల పరిధిలో 70 సీసీ కెమెరాల ఫుటేజీలను విశ్లేషించారు. టెక్నికల్ అనాలసిస్, ఇన్ఫర్మేషన్ టీమ్స్‌తో కలిపి మొత్తం 5 ప్రత్యేక బృందాలతో సుమారు 40 మంది పోలీ సు అధికారులు, సిబ్బంది 80మందికి పైగా అనుమానితులను విచారించారు. ప్రిన్సిపాల్ మృతికి సంతాపంగా వారం రోజులు స్కూల్‌కు సెలవులు ప్రకటించడంతో విద్యార్థుల విచారణ విషయంలో కొంత అలస్యం జరిగిందని పాఠశాల ప్రారంభమైన వెంటనే పోలీసులు, విద్యార్థులు సున్నితంగా విచారించడంతో పాటు రెండు రోజులుగా స్కూల్‌కు రాని కొంతమంది విద్యార్థులపై ప్రత్యేక నిఘా పెట్టారు. జల్సాలకు అలవాటు పడిన కొందరు విద్యార్థుల కదలికలను పరిశీలించగా సీసీ ఫుటేజీలో లభించిన ఆధారాలు ఇద్దరూ విద్యార్థులపై అనుమానాలను బలపర్చాయి. నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం ఉద యం 11.30 గంటల సమయంలో పెండ్లిపాకల ఎక్స్‌రోడ్డు నుంచి మల్లేపల్లి వైపు బైక్‌పై వస్తున్న ఇద్దరు పదోతరగతి విద్యార్థులను దొనియాల ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, వారి వద్ద రూ.154 లక్షల నగదు లభించింది. స్వాధీనం చేసుకున్న నగదులో మూడు 500 రూపాయల నోట్లకు రక్తపు మరకలు ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. దీంతో ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించడంతో రూపారెడ్డిని హత్య చేసి ఆమె వద్ద ఉన్న నగదును అపహరించినట్లు విద్యార్థులు తెలిపారని పోలీసులు తెలిపారు.


**గత నెలలోనే బీజం..**

పోలీసుల దర్యాప్తులో హత్యకు పాల్పడిన ఇద్దరు విద్యార్థులూ ఒకే హాస్టల్ గదిలో ఉంటూ జల్సా లకు అలవాటు పడ్డారు. తల్లి దండ్రులకు తెలియకుండా సెల్‌ఫోన్లు వినియోగిస్తూ సోషల్ మీడియా, యూట్యూబ్‌ల్లో సులభంగా డబ్బు సంపాదించే మార్గాలను అన్వేషించేవారు. గత నెలలో హాస్టల్‌లో డబ్బుతో పట్టుబడిన సందర్భంగా ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు సమక్షంలో విద్యార్థులను మందలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ప్రిన్సిపాల్‌పై కక్ష పెంచుకున్న వారు ఆమె వద్ద పెద్ద మెత్తంలో డబ్బు ఉం టుందనే ఉద్దేశంతో హత్య చేసి, ఆధారాలు దొరక్కుండా ఎలా తప్పించుకోవాలో సోషల్ మీడియాలో వెతికారు. అనంతరం హత్యకు ప్రణాళిక రచించినట్లు పోలీసులు తెలిపారు. హత్యకు ముందు సదరు విద్యార్థులు వారం రోజుల పాటు రూపారెడ్డి కదలికలను గమనించినట్లు పోలీసులు తెలిపారు. పథకంలో భాగంగా కత్తి, గ్లౌజులు కొనుగోలు చేశారన్నారు. హత్య జరిగిన రోజు సాయంత్రం రూపారెడ్డి పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత బ్యాగులో నుంచి ఎరుపు రంగు హుండీ, ప్యాంట్ తీసుకొని వచ్చినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఇద్దరూ రూపారెడ్డి ఇంటి సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకున్నారని అన్నారు. ఒకరు బయట కాపలా ఉండగా మరొకరు ఇంటి వెనుక భాగం నుంచి లోపలికి వెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడయిందన్నారు. తెరిచి ఉన్న వంట గదిలో నుంచి ఇం ట్లోకి ప్రవేశించి రూపారెడ్డిపై కత్తితో దాడి చేసినట్లు తెలిపారు. అనంతరం బెడ్రూంలో ఉన్న సుమారు రూ.2.50లక్షల నగదు తీసుకొని ఇంటి వెనుక గోడ దూకి పారిపోయినట్లు తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తి, గ్లౌజులు, సెల్‌ఫోన్‌ను చెట్ల పొదల్లో పడేసి కొంతదూరం వెళ్లిన తర్వాత దుస్తులు మార్చుకున్నారన్నారు. కేసును ఛేదించిన డీఎస్పీ ఎమ్‌వీ శ్రీనివాసరావు, మల్లేపల్లి సీఐ నవీన్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్, జితేందర్ రెడ్డి, మల్లేపల్లి ఎస్సై రమేష్, చింతపల్లి ఎస్సై రామ్మూర్తి, గుడిపల్లి ఎస్సై నరసింహులు, గుర్రంపోడు ఎస్సై వెంకన్న, సీసీఎస్ ఎస్సై సురేష్, హెడ్ కానిస్టేబుళ్లు కరుణాకర్, విష్ణువర్ధనగిరి, వహీద్ పాషా, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి, ప్రసాద్ రావు, ఫయాజ్, ప్రభాకర్, కానిస్టేబుళ్లు హేమూ నాయక్, గులాం దస్తగిరి, సాయికుమార్, శివరాజ్, జునైద్ అహ్మద్, నరేశ్, సాయి, కమల్‌కిశోర్, వేణుగోపాల్ రెడ్డి, భాస ర్, శరణ్‌రెడ్డి, నాగరాజు, అనిల్, శేఖర్‌ను ఎస్పీ అభినందిస్తూ రివార్డులు ప్రకటించారు.

# గోదావరి జలాలతో నవాబ్‌పేట రిజర్వాయర్‌ను నింపాలి

**సాగునీటి సమస్యలు పరిష్కరించాలని బీజేపీ ధర్నా**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో/క్రైమ్ మిర్రర్ :** గుండాల మండలంలోని రైతాంగ సాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీజేపీ గుండాల మండల అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతుల సాగునీటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. నవాబ్‌పేట రిజర్వాయర్‌ను గోదావరి జలాలతో నింపి, గుండాల మండలంలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నీటితో నింపాలని బీజేపీ నాయకులు కోరారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, రిజర్వాయర్‌కు గోదావరి జలాలను మళ్లిస్తే మండలంలోని రైతాంగానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి గుండాల మండలానికి గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. సాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతాంగ సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడా నాగయ్య, మండల ఉపాధ్యక్షుడు వెంపటి సురేష్, ప్రధాన కార్యదర్శులు కప్పరి నాగిరెడ్డి, శ్రీకాంత్, ఆవుల సాయి తేజ, బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం సోమరాజు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు ఎలిమినేటి ఎల్లయ్య, విష్ణు, సురేష్, మైపాల్ రెడ్డి, మహేష్, మహిళా నాయకురాలు సంగీతతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి గోదావరి జలాలను గుండాల మండలానికి అందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.



# బతుకమ్మ ఘాట్‌కు పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన

**రామకృష్ణాపూర్19 (క్రైమ్ మిర్రర్) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది 5వ వార్డులో రూ.5 లక్షల జనరల్ ఫండ్ నిధులతో చేపట్టనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో తాను ఈ ప్రాంతంలో మార్నింగ్ వాకింగ్‌కు వచ్చిన సమయంలో ఇచ్చిన మాట ప్రకారమే, సంపూర్ణ నిధుల అనుమతులు లేకపోయినప్పటికీ, కాంట్రాక్టర్ ఇబ్బందుల్లో ఉన్నా చెప్పిన మాట ప్రకారం రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయించామని మంత్రి గుర్తుచేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.క్యాతన్‌పల్లి పట్టణ అభివృద్ధి గురించి మాట్లాడుతూ… గతంలో ఈ ప్రాంతంలోని పలు వార్డులలో సరియైన సీసీ రోడ్లు, సైడ్ డ్రైయిన్లు, వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం అన్ని వార్డులలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశామని, మిగిలిన సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణ పనులను కూడా త్వరలోనే పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పట్టుదలతో పనిచేస్తే ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బత్తుల వేణు, స్థానిక అవార్డు కౌన్సిలర్ దాముఖ శిరీష-రమేష్,పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరిన తెలంగాణ రాజ్యాధికారి పార్టీ నాయకులు.....



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పౌరసరఫరాల శాఖ అధికారి పుల్లయ్య ని పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 250 మంది అర్హుల దరఖాస్తు పత్రాలను పౌరసరఫరాల శాఖ అధికారికి అందజేశారు. దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులైన వారందరికీ ఎలాంటి జాప్యం లేకుండా నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ కార్డు అత్యంత కీలకమైనదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు నిత్యావసర సరుకులు పొందేందుకు రేషన్ కార్డు ప్రధాన ఆధారమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, శేరిలింగంపల్లి జనరల్ సెక్రటరీ కురుమూర్తి ముదిరాజ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల ఫోటో ఒ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను చిట్యాల కనుక దుర్గమ్మ గుడి వద్ద చిట్యాల మండల అధ్యక్షులు దేవనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయ్యన్న , తెలంగాణ రాష్ట్ర మహిళ సహాయ కార్యదర్శి ఏళ్ల మాధవి హాజరై లూయిస్ దాగూరే చిత్రపటానికి పూల మాలలు వేసి , అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్ తినిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రచార కార్యదర్శి ముప్పా సుఖేందర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల ఆనంద్ , మండల ప్రధాన కార్యదర్శి కురాకుల సుధీర్ , మండల కోశాధికారి చొప్పరి లింగస్వామి , గాలి యాదగిరి, ఏనుగు రవీందర్ రెడ్డి, నూనె యాదగిరి, మెండే నరసింహ, నల్ల నర్సిరెడ్డి, కన్నెబోయిన నరేందర్ యాదవ్, గంజి గోవర్ధన్, చిర్రబోయిన రవీందర్, గుండాల లింగస్వామి, ఎద్దు శేఖర్, జటంగి శేఖర్, పబ్బు సత్తయ్య, అవిశెట్టి మల్లేష్, శ్రీ రామోజు నరేష్, మూడు దుర్గ శ్రీకాంత్, శ్రీధర్, చిర్రబోయిన రమేష్, చాపల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఎన్ఎస్పీ కాల్వపై బ్రిడ్జి మంజూరుకు కృషి చేసిన ఎంపీ రఘురాం రెడ్డికి కైకొండాయిగూడెం కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నగరంలోని విజయనగర్ కాలనీ మార్గంలో నాగార్జునసాగర్ కాల్వపై..రూ.3.47 కోట్లతో బ్రిడ్జి మంజూరు చేయించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ని వారి నివాసంలో కైకొండాయిగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒకటో డివిజన్ కార్యదర్శి శీలం వీరబాబు, అధ్యక్షులు పందుల తిరుపతిరావు, నాయకులు నాగటి ఉపేందర్, పార్టీ ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, భూక్యా ఉపేందర్, కార్యదర్శి భూక్య గోపి ఎంపీని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కైకొండాయిగూడెం, దానవాయిగూడెం వెళ్లేందుకు, అలాగే రామన్నపేట మీదుగా దోర్నకల్ మార్గం చేరుకునేందుకు... ఈ బ్రిడ్జి నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎంపీ పలుమార్లు రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారని, అలాగే గతంలో జలసౌధ సమీక్ష సమావేశంలో విన్నవించగా ఈ వంతెన మంజూరయిందని, ఈ ప్రాంత ప్రజలు ఎంపీ గారిని ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.



# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

- సీనియర్ ఫోటో గ్రాఫర్లకు సన్మానం
- మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి ఆగస్టు 19 క్రైమ్ మిర్రర్:** సమాజంలో జరిగే విభిన్న సంఘటనలను, మధుర జ్ఞాపకాలను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించే మహత్తర శక్తి ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో సుభాష్ చౌరస్తాలో లైఫ్ స్టైల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఫోటోగ్రఫీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సృజనాత్మకతకు నిదర్శనం మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో ఎన్నో అధునాతన మార్పులు, డిజిటల్ సాంకేతికత అందుబాటులోకి వచ్చాయని చైర్మన్ తెలిపారు. కెమెరా వెనుక ఉండే ఫోటోగ్రాఫర్ల శ్రమ, వారి సృజనాత్మకత ఎంతో అభినందనీయమని కొనియాడారు. కంటికి కనిపించే ప్రతి దృశ్యాన్ని కళాత్మకంగా కంటిపాపలా చిత్రీకరించి సమాజానికి అందించే పాత్ర వారిదేనని కొనియాడారు. ఈ సందర్భంగా ఏళ్లుగా ఫోటోగ్రఫీ వృత్తిని నమ్ముకుని సేవలందిస్తున్న లైఫ్ స్టైల్ అసోసియేషన్ అధ్యక్షులు అజంత వెంకటన్న, ప్రీతి రాము, శిల్ప భాస్కర్, శ్రీలక్ష్మి నాగరాములు పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, లైఫ్ స్టైల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పెద్ద సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.బి

# కిస్మత్‌పూర్ దర్గా విలేజ్ 60 గజాల కాలనీ సమస్యలు

**అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం**

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్, కిస్మత్‌పూర్ డివిజన్ పరిధిలోని దర్గా విలేజ్ 60 గజాల కాలనీ ప్రాంతం తీవ్రమైన డ్రైనేజీ, మౌలిక వసతుల సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. వీధుల్లో డ్రైనేజీ నీరు నిలిచి పొంగిపొర్లుతున్నా సంబంధిత పురపాలక, ఇంజనీరింగ్ విభాగాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య సమస్యలు, ప్రజల ఇబ్బందులు రోడ్లపై మురుగు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుండటంతో కాలనీవాసులు, చిన్నారులు, వయోవృద్ధులు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. కనీసం రోడ్డు దాటి బయటకు వెళ్లే పరిస్థితి కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారుల ఉదాసీనతపై విమర్శలు ఈ సమస్యపై రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి మరియు, ఇంజనీరింగ్ విభాగానికి ఎన్నిసార్లు విన్నవించినా, ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు రాకుండా సమస్యను కాలయాపన చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. నవీన్ కుమార్ ముదిరాజ్ ఘాటుగా విమర్శించారు.

**వెంటనే చేపట్టాల్సిన చర్యలు**



60 గజాల చిన్న ప్లాట్లలో నివసించే పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక నిధులు కేటాయించాలని, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. డిప్యూటీ కమిషనర్ , ఇంజనీరింగ్ విభాగం అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి, పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి.

**ధర్నా హెచ్చరిక**

రాబోయే రెండు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే, ప్రజా సంఘాలు, స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ఎం. నవీన్ కుమార్ ముదిరాజ్ మరియు కాలనీవాసులు హెచ్చరించారు.

# మణికొండ డివిజన్‌లో ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న గందరగోళం

**విచారణ జరిపి బిఎల్ఒలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడి డిమాండ్**



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** మణికొండ డివిజన్ పరిధిలో కొందరు బిఎల్ఒల పనితీరులో మార్పు లేకపోవడంతో పాటు, ఎస్ఐఆర్ ప్రక్రియ తర్వాత కూడా ఓటర్ల జాబితాలో అనేక అనుమానాస్పద అంశాలు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త వాసిరెడ్డి నరేష్ ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైన సమయంలోనే మణికొండ డివిజన్ పరిధిలో ఒకే చరవాణి సంఖ్యకు 714 మంది ఓటర్లు అనుసంధానమై ఉన్నట్లు గుర్తించి, దీనిపై నార్సింగి వలయం సహాయ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ సమయంలో అధికారులు బూత్‌ల వారీగా వివరాలు కూడా అడిగినట్లు పేర్కొన్నారు. 58వ బూత్‌లో అప్పట్లో ఒకే చరవాణి సంఖ్యకు 210 మంది ఓటర్లు నమోదై ఉండగా, ఎస్ఐఆర్ తర్వాత కూడా అదే చరవాణి సంఖ్యపై మరో 50 మంది ఓటర్లు కొనసాగుతున్నట్లు కనిపించడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఓటర్ల జాబితా వంటి అత్యంత కీలకమైన అంశంలో ఇలాంటి తప్పిదాలు పునరావృతం కావడం ఆందోళనకరమని, ఫిర్యాదులు చేసినప్పటికీ వాటిపై అధికారులు తగిన స్థాయిలో స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. జిల్లా పాలనాధికారి తక్షణమే జోక్యం చేసుకుని మణికొండ డివిజన్‌లో ఓటర్ల జాబితా, బిఎల్ఒల పనితీరు, ఒకే చరవాణి సంఖ్యపై నమోదైన బహుళ ఓటర్ల వివరాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విచారణలో బిఎల్ఒల నిర్లక్ష్యం, విధుల్లో అలసత్వం లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే, బాధ్యులైన వారిపై తక్షణమే ఉద్యోగ నిలిపివేతతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కును కాపాడటం అధికారుల బాధ్యత అని, ఓటర్ల జాబితాలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, ఖచ్చితత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సామాజిక న్యాయమే లక్ష్యంగా నూతన కమిటీ..!!

- నేడు ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ మండల అధ్యక్షుడి ఎన్నిక
- ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ
- అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరు కావాలి : బెల్లంపల్లి సురేష్ మాదిగ



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం (20వ తేదీ) ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ మండల నూతన అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ తెలిపారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. మండలంలోని ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎన్నిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బెల్లంపల్లి సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు రాబోయే రోజుల్లో సామాజిక అసమానతలపై సమర్థవంతంగా పోరాటాలు నిర్వహించేందుకు నూతన మండల నాయకత్వ నిర్మాణం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి సంస్థను మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన మండల అధ్యక్షుడి ఎన్నిక అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో సంస్థ కార్యకలాపాలను విస్తృతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై ఉద్యమాలను చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఎన్నిక కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరై నూతన మండల కమిటీ ఏర్పాటుకు సహకరించాలని బెల్లంపల్లి సురేష్ మాదిగ కోరారు. సామాజిక అసమానతలను రూపుమాపే దిశగా భవిష్యత్ కార్యక్రమాలకు ఈ నూతన నిర్మాణం బలమైన పునాది కానుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేగొండలో భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత..!!

- రేగొండలో పాత రైస్ మిల్ గోడౌన్‌పై సివిల్ సప్లైస్, రెవెన్యూ శాఖల సంయుక్త దాడులు
- అక్రమంగా నిల్వ చేసిన 444.75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం
- పలువురి పాత్రపై అధికారుల విచారణ
- చట్టపరమైన చర్యలకు సిద్ధమైన అధికారులు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా రేగొండ మండలంలో భారీగా అక్రమంగా నిల్వ చేసిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని సివిల్ సప్లైస్, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నారు. పాత రైస్ మిల్ గోడౌన్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 444.75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అధికారుల తనిఖీల్లో బయటపడింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 18న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో రేగొండ మండలంలోని పాత రైస్ మిల్ గోడౌన్‌లో సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రాజు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పీడీఎస్ బియ్యం బస్తాలు గుర్తించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా డీఎం, డీఎస్ఓ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, బియ్యం పీడీఎస్ బియ్యంగా ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం ఆగస్టు 19న ఉదయం సుమారు 7 గంటలకు పంచనామా నిర్వహించి, బియ్యం బస్తాలను లెక్కించి తూకం వేయగా మొత్తం 444.75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బియ్యాన్ని అధికారికంగా స్వాధీనం చేసుకుని, తదుపరి ఉన్నతాధికారుల ఆదేశాలు అందే వరకు భద్రతా పరిరక్షణ కోసం మారుతి ఇండస్ట్రీస్ రైస్ మిల్‌లో సురక్షితంగా ఉంచారు. ఈ సంయుక్త దాడుల్లో సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్, టెక్నికల్ అసిస్టెంట్ రాహుల్, డీసీఎస్ఓ, డీఎం సివిల్ సప్లైస్, రేగొండ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ వ్యవహారంలో వాహన యజమాని, కమ్ డ్రైవర్ తూర్పాటి శ్రీనివాస్, అలాగే పాత రైస్ మిల్ గోడౌన్ యజమాని శ్రీనివాస్, సాంబశివుడు తదితరుల పాత్రపై అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

# జ్ఞాపకాలను బంధించి అద్భుతాన్ని చూపెట్టేది ఫోటో గ్రాఫర్:ఎస్సై సీత పాండు

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అసోసియేషన్ మండల అధ్యక్షుడు గంగాపురం సాయి గౌడ్ అధ్యక్షత వహించారు. వేడుకల్లో భాగంగా కెమెరాను సృష్టించి, ఫోటోగ్రఫీ రంగానికి పునాది వేసిన పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎస్సై సీత పాండు జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వినోదానికే కాకుండా, నేర పరిశోధనలో, సమాజంలోని సంఘటనలను వెలుగులోకి తెచ్చేందుకు కెమెరా ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతోందని పేర్కొన్నారు.ఈ వేడుకలలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు పాలకూర్ల యాదయ్య గౌడ్, ఎస్.కే పాషా, మండల ప్రధాన కార్యదర్శి మందుగుల సాయి కిరణ్, మండల నాయకులు కొండ శ్రీకాంత్, చిలువేరు శంకర్, నీళ్ల రాజు, మొగుదాల ప్రదీప్, గడ్డం రాజు, బొకారం నాగార్జున, సోను తదితరులు పాల్గొన్నారు.







# త్రీ వీల్లర్ మోటర్ సైకిళ్లను పంపిణీ చేసిన :మంత్రి పొంగులేటి శ్రీనన్న

మంత్రివర్యులు పొంగులేటి శ్రీనన్నకు కృతజ్ఞతలు.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన అనుగోజు అరుణ కుమారికి ఈ రోజు కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం నందు పేదలపెన్నిధి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి త్రీ వీల్లర్ మోటర్ సైకిల్ ను పంపిణీ చేసారు. ఈ సందర్బంగా అరుణ మాట్లాడు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనన్నకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ మాలోత్ కళావతి, ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ అయోధ్య రామయ్య, చావా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వర్ధెల్లి వీరమల్లు కుటుంబానికి అండగా నిలిచిన

మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్



**క్రైమ్ మిర్రర్, తుంగతుర్తి :** తుంగతుర్తి మండల విలేకరి వర్ధెల్లి వీరమల్లు గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారిని పరామర్శించి, ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, డయాలసిస్ చికిత్స కోసం ఇరవై వేల ఆర్థికసాయం అందజేసి, వారి కుటుంబానికి అండగా నిలిచిన మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, విలేకర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ట్రస్ట్ ముసుగులో 37ఎకరాల భూమి కబ్జా....?

**ఫేక్ డాక్యుమెంట్లతో మదర్సా భూమి ఆక్రమణ....!**

**జెట్ కౌంటీ వెంచర్‌పై స్టే.. ఉన్నా ఇతరులకు ప్లాట్లు విక్రయాలు...**

**ఫేక్ డాక్యుమెంట్లతో 37 ఎకరాలు కబ్జాచేశారని కుటుంబ సభ్యుల ఆరోపణ...!**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలో భూ ఆక్రమణలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. రాజకీయ, ఆర్థిక అండతో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి సామాన్యుల భూములను కబ్జా చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మహేశ్వరం మండలం మంఖాల్ గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నం. 448, 449, 486, 487, 488లో గల 37-32 ఎకరాల భూమిని "జామియా ఐ ఇలాయాలా ట్రస్ట్" పేరుతో ఆక్రమించారని హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ బిన్ సలామ్ బిన్ మాకాషీన్ కుటుంబ సభ్యులు మంగళవారం మహేశ్వరంలో మీడియా సమావేశం నిర్వహించి ఆరోపించారు. 1984లో సయ్యద్ బిన్ సలామ్ బిన్ మాకాషీన్, అబ్దుల్ రహీం బిన్ సలాం బా నయీమ్, మహమ్మద్ యూసఫ్ ఖాన్ అనే ముగ్గురు తమ సొంత డబ్బుతో భూమి కొన్నారు. పేద ముస్లిం పిల్లల కోసం 1985లో "మదర్సా ఉర్దూ స్కూల్" ఏర్పాటు చేశారు. 2003లో సయ్యద్, యూసఫ్ ఖాన్ మరణించారు. 1995లో టీచర్‌గా చేరిన అబ్దుల్లా బిన్ అబ్దుర్ రహీం బా నయీమ్, 2006లో రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై ఫేక్ అఫిడవిట్లు సృష్టించి సయ్యద్, యూసఫ్ పేర్లను రికార్డుల నుంచి తొలగించారని ఆరోపించారు. 2023లో ట్రస్ట్ పేరుతో రాజేంద్రనగర్ ౸ా౹ాలో ఫేక్ రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. జెట్ కౌంటీ వెంచర్ పేరుతో విక్రయాలు అదే భూమిలో "జెట్ కౌంటీ హైమార్క్ కన్‌స్ట్రక్షన్స్" పేరుతో వెంచర్ చేసి గజం రూ. 32,000కు అమ్ముతున్నారని ఆరోపించారు. కోర్టు స్టే ఉన్నా నిర్మాణాలు చేస్తున్నారని, మదర్సా షెడ్‌ను కూడా కూల్చేశారని చెప్పారు. ఒకప్పుడు 350-400 మంది విద్యార్థులు ఉండగా ఇప్పుడు 15 మంది కూడా లేరన్నారు. ట్రస్ట్ పేరుతో తెరవెనుక అబ్దుల్ రహీం కుటుంబమే లబ్ధి పొందుతుందని ఆరోపించారు. ప్రజలు జెట్ కౌంటీలో ప్లాట్లు కొనవద్దని హెచ్చరించారు. దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కందుకూరులో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తికి ఒక రోజు జైలు,10 వేల జరిమానా...!

**మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు --- ఇన్‌స్పెక్టర్ హెచ్చరిక**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడికి కోర్టు జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించింది. కందుకూరు ౸ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు కూకట్‌పల్లికి చెందిన రాజ్‌బీర్ సింగ్ ను అదుపులోకి తీసుకున్నారు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో 311% దీూజ నమోదు కావడంతో అతనిపై కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని ఇబ్రహీంపట్నం కోర్టులో హాజరుపరచగా, గౌరవ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వి.సుజాత మోటార్ వెహికల్స్ యాక్ట్ సెక్షన్ 185(ఘ) ప్రకారం ఒక రోజు జైలు శిక్షతో పాటు ?10,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా కందుకూరు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎచ్ .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తనతో పాటు ఇతర వాహనదారుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# నకిలీ వాట్సాప్‌తో రూ.కోటి మోసం

**10 రోజుల్లోనే బాధితుడికి నగదు రికవరీ.....**

**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ ప్రతినిధి :** వాట్సాప్‌లో సంస్థ యజమాని పేరుతో నకిలీ ప్రొఫైల్ సృష్టించి రూ.కోటి మోసానికి పాల్పడిన కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఛేదించారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన దీపక్ కుమార్ (37)ను అరెస్ట్ చేసి, మోసపోయిన మొత్తం రూ.1 కోటిని కేవలం 10 రోజుల్లోనే బాధితుడికి తిరిగి అందించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 4న ఓ చీరల రిటైల్ సంస్థలో పనిచేస్తున్న అకౌంటెంట్‌కు సంస్థ యజమాని పేరుతో ఉన్న నకిలీ వాట్సాప్ ప్రొఫైల్ నుంచి ఆర్థిక లావాదేవీకి సంబంధించిన సందేశం వచ్చింది. అది యజమాని నుంచి వచ్చినదేనని నమ్మిన అకౌంటెంట్ సంస్థకు చెందిన కరూర్ వైశ్య బ్యాంకు ఖాతా నుంచి రూ.1,00,00,000ను ఇండస్‌ఇండ్ బ్యాంకు ఖాతాకు బదిలీ చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బ్యాంకు లావాదేవీలు, నిధుల కదలికలను పరిశీలించగా.. మోసపూరితంగా బదిలీ చేసిన నగదు రాయల్ మోడ ప్రైవేట్ . లిమిటెడ్ పేరుతో ఉన్న కార్పొరేట్ కరెంట్ ఖాతాకు చేరినట్లు గుర్తించారు. ఆ ఖాతాను మ్యూల్ అకౌంట్‌గా ఉపయోగించి నగదును ఇతర ఖాతాలకు తరలించేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక ఆధారాలు, బ్యాంకు లావాదేవీలను విశ్లేషించిన పోలీసులు నిందితుడు దీపక్ కుమార్‌ను గుర్తించారు. ఈ నెల 8న లక్నోలో అతడిని అరెస్ట్ చేశారు. అక్కడి న్యాయస్థానంలో హాజరుపరిచి ట్రాన్సిట్ రిమాండ్ పొందిన అనంతరం సైబరాబాద్‌కు తరలించి కూకట్‌పల్లిలోని ×౸ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. సీపీ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ.. పోలీసుల తక్షణ చర్యలు, న్యాయస్థానం సకాలంలో ఇచ్చిన ఉత్తర్వుల కారణంగా మోసపోయిన మొత్తం రూ.1 కోటిని సురక్షితంగా తిరిగి పొందగలిగామని తెలిపారు. రంగారెడ్డి పీడీజే మార్గదర్శకత్వంలో కూకట్‌పల్లి న్యాయస్థానం నగదును పునరుద్ధరించేందుకు అవసరమైన ఉత్తర్వులను ఒక్క రోజులోనే జారీ చేసిందన్నారు. దీంతో ఈ నెల 14న, ఘటన జరిగిన 10 రోజుల్లోనే మొత్తం నగదును బాధితుడికి చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా తిరిగి





అందించినట్లు వెల్లడించారు. అదేవిధంగా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సీ ఆర్ పీ ) ద్వారా జరిపిన తదుపరి విశ్లేషణలో నిందితుడి బ్యాంకు ఖాతాకు ఇతర రాష్ట్రాల్లో నమోదైన సైబర్ క్రైమ్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించినట్లు సీపీ తెలిపారు. ఈ మోసంలో మరికొందరి ప్రమేయం ఉందా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని, పూర్తి మనీ ట్రయిల్‌ను గుర్తించే పనిలో ఉన్నామని చెప్పారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ ఎ. మన్మోహన్, ఎస్ఐ శ్రీనివాసులు, వారి బృందం దర్యాప్తు చేసింది. సైబర్ క్రైమ్స్ డీసీపీ కె. పుష్ప మార్గదర్శకత్వంలో, ఏసీపీ ఎ. రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగింది. ప్రజలకు సైబరాబాద్ పోలీసుల సూచనలు అధిక మొత్తంలో నగదు బదిలీ చేయాలని వాట్సాప్ లేదా ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సందేశం వస్తే వెంటనే స్పందించకుండా, ప్రత్యామ్నాయ కమ్యూనికేషన్ మార్గం ద్వారా సంబంధిత వ్యక్తిని ధృవీకరించుకోవాలని పోలీసులు సూచించారు. వాట్సాప్ ప్రొఫైల్ ఫొటో, డిస్‌ప్లే నేమ్ లేదా మెసేజ్‌ను మాత్రమే నమ్మి ఆర్థిక లావాదేవీలు చేయవద్దని హెచ్చరించారు. తెలియని ౹ాౌఖ ఫైళ్లు, అనుమానాస్పద అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయకూడదన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేయడం లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సీ ఆర్ పీ )లో ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును త్వరగా సురక్షితం చేసే అవకాశం ఉంటుందని పోలీసులు తెలిపారు. అత్యవసరంగా డబ్బు పంపాలని వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నగదు బదిలీకి ముందు సంబంధిత వ్యక్తిని స్వతంత్రంగా ధృవీకరించుకోవాలని సూచించారు.

# దమనకాండకు బెధరని కమ్యూనిస్ట్ యోధుడు

**మేకల రాములు స్థూపావిష్కరణలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.**

**సంస్థాన్ నారాయణపురం, క్రైమ్ మిర్రర్ :** అక్రమ నిర్బంధాలతో పోలీసు దమన కాండను ఎదుర్కొన్న బెదరని కమ్యూనిస్టు పోరాటయోధుడు మేకల రాములు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండలం చిల్లాపూర్ గ్రామానికి చెందిన సిపిఐ నాయకుడు మేకల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన స్మారక చీనంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చిల్లాపురం గ్రామంలో స్థూపాన్ని నిర్మించారు. బుధవారం నిర్వహించిన స్తూపావిష్కరణకు ఎమ్మెల్సీ నెల్లికటి సత్యం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నారాయణపురం మండలం తో పాటు చిల్లాపురం గ్రామంలో సిపిఐ పార్టీ బలోపేతానికి నిర్బంధాలను ధమన కాండను సైతం లెక్కచేయకుండా కడవరకు పోరాడిన యోధుడు మేకల రాములు అని గుర్తు చేశారు. పోలీసులు అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలకు గురిచేసిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న వ్యక్తి ఆయన అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఎన్నో త్యాగాలు చేసి కడవరకు అదే పార్టీలో కొనసాగిన నిబద్ధత గల వ్యక్తి రాములు అని కొనియాడారు. మేకల రాములు స్ఫూర్తితో నేటితరం యువత సిపిఐ పార్టీ బలోపేతానికి పనిచేయాలని ఆయన సూచించారు. అవిశ్రాంతంగా కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేసిన మేకల రాములు కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య,పల్లె శేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య,కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు,వివిధ శాఖల కార్యదర్శిలు, పార్టీ సర్పంచ్ లు,వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకై ఐక్యంగా కదులుదాం

**ఈనెల 29, 30, 31తేదీల్లో భువనగిరి నుండి ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వరకు పాదయాత్ర**

**31న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయండి**

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, క్రైమ్ మిర్రర్:** భువనగిరి జిల్లా నూతనంగా ఏర్పడి దశాబ్ధం అవుతున్న ఇంతవరకు ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టు పురోగతి సాధించలేదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా విమర్శించారు. బుధవారం పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశం గుర్రం రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరుగక ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జిల్లాకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం అని అన్నారు. లక్షల మంది చిన్న, సన్నకారు మధ్యతరగతి రైతాంగం వ్యవసాయ ఆధారంగా తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో సాగుకు కీలకమైన బస్వాపురం, గంధమల్ల, చర్లగూడెం లాంటి బహుళార్ధక సాదక ప్రాజెక్టులు నిధుల కొరత వల్ల ఏళ్ల తరబడి పనులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులకు తక్షణం నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. చిన్న నీటి కాలువలైన బునాదిగాని కాల్వ, ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువల పూర్తికి కూడా నిధులు కేటాయించాలని, నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ ఈనెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి అంబేద్కర్ స్టాచ్ నుండి హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వరకు పాదయాత్ర నిర్వహించి వేలాది మందితో 31వ తేదీన మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలు రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. పాదయాత్ర ప్రారంభ సభకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, మాజీ శాసనమండలి మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, మహాధర్నకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు గ్రామ నాయకులు ముద్దం సత్తయ్య, గుర్రం రామచంద్రారెడ్డి, పగిళ్ల వేణుగోపాల్ రెడ్డి , మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియుటిఎస్ మునుగోడు నూతన కమిటీ ఎన్నిక




**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** నల్లగొండలోని పి ఆర్టియు భవన్ లో పిఆర్టియుటిఎస్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమై 2026 – 28 సంవత్సరానికి మునుగోడు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది..నూతన మండల అధ్యక్షులుగా సయ్యద్ యూసఫ్ పాషా, ప్రధాన కార్యదర్శిగా గొడ్డటి నరసింహాలు ఎన్నికయ్యారు.అసోసియేట్ అధ్యక్షులుగా మేకల అన్నపురెడ్డి, మహిళ అధ్యక్షులుగా పి జ్యోతి, కమిటీ ఉపాధ్యక్షులుగా, సభ్యులుగా నియమితులయ్యారు. సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ తోపాటు పలువురు పాల్గొన్నారు..సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

# ఫోటో, వీడియో గ్రాఫర్ల నైపుణ్యాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ అండ

**త్వరలో ఆధునిక సాఫ్ట్‌వేర్‌తో ప్రత్యేక శిక్షణకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హామీ**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్‌లో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్లకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఫోటోగ్రఫీ రంగం ప్రాధాన్యతను వివరిస్తూ, ఫోటోగ్రఫీ ఆవిర్భావం నుంచి నేటి ఆధునిక డిజిటల్ ఫోటోగ్రఫీ వరకు ఈ రంగం అనేక సాంకేతిక మార్పులను సాధించిందన్నారు. ప్రస్తుతం కెమెరా టెక్నాలజీతో పాటు వీడియో గ్రాఫీ, డ్రోన్ ఫోటోగ్రఫీ, సినిమాటోగ్రఫీ, ఫోటో–-వీడియో ఎడిటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్, సోషల్ మీడియా కంటెంట్ క్రియేషన్ వంటి అనేక విభాగాలు ఫోటోగ్రఫీ రంగంలో భాగమయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఫోటోగ్రాఫర్లు కేవలం కెమెరా వినియోగానికే పరిమితం కాకుండా ఆధునిక సాఫ్ట్‌వేర్, ఎడిటింగ్, డిజైనింగ్, వీడియో ప్రొడక్షన్ తదితర నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

### ఫోటో, వీడియో గ్రాఫర్లకు ఉచిత నైపుణ్య శిక్షణ

కల్వకుర్తి, పరిసర ప్రాంతాల్లోని ఫోటో, వీడియో గ్రాఫర్ల నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో ప్రత్యేక ఉచిత నైపుణ్య శిక్షణ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ శిక్షణలో ఫోటో ఎడిటింగ్, వీడియో ఎడిటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్, కలర్ గ్రేడింగ్, సినిమాటోగ్రఫీ, డిజిటల్ కంటెంట్ క్రియేషన్ తదితర ఆధునిక అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. శిక్షణకు అవసరమైన అధునాతన సాఫ్ట్‌వేర్‌ను సమకూర్చడంతో పాటు, నిపుణులైన శిక్షకులతో ప్రత్యేక శిక్షణ ఇప్పించనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ కేవలం సర్టిఫికెట్‌కే పరిమితం కాకుండా ఫోటో, వీడియో గ్రాఫర్ల వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించి, ఉపాధి మరియు ఆదాయ అవకాశాలను మెరుగుపరిచే విధంగా ఉంటుందని తెలిపారు. "కాలంతో పాటు టెక్నాలజీ మారుతోంది. టెక్నాలజీ మారుతున్న కొద్దీ మన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలి. ఫోటోగ్రఫీని వృత్తిగా కొనసాగిస్తున్న వారికి ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి నా వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్లకు ఆధునిక నైపుణ్యాలను ఉచితంగా అందించేందుకు ఐక్యత ఫౌండేషన్ ముందుకు రావడం పట్ల యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగినేని రవికుమార్, ఉపాధ్యక్షుడు ఎం.డి. రియాజ్, ప్రధాన కార్యదర్శి నందు, కోశాధికారి వంశీతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, ప్రతినిధులు, యూనియన్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తగూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్**

**సిపిఎం ముత్తగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్వే**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ముత్తగూడెం లో 20, 21 వార్డుల పరిధిలో ఉన్న హైస్కూల్, ప్రైమరీ స్కూల్, హెల్త్ సబ్ సెంటర్ మరియు అంగనవాడి కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెం 20, 21 వార్డులలో నెలకొన్న సమస్యలపై సి పి ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సర్వే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్బసీరుద్దీన్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పక్కా భవనం లేకపోవడమే కాకుండా రెండవ ఏ.ఎన్.ఎం పోస్ట్ ఖాళీగా ఉంది. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు మందులు కూడా సరిపడా రావటం లేదని ఈ సర్వేలో వెల్లడైనట్టు ఆయన తెలియజేశారు. ఒక అంగన్వాడీ కేంద్రంలో ఆయా లేకపోవడం, ఇంకొక అంగన్వాడీ కేంద్రం అపరిశుభ్రంగా ఉందిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్.ఎం పోస్ట్ ఖాళీగా ఉండటంతో పాఠశాలకు మిడ్ డే మీల్స్ వండేందుకు ప్రత్యేకమైన షెడ్డు లేకపోవడంతో ఇబ్బంది జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని , లేని పక్షంలో సిపిఎం పార్టీ తరుపున ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా 20వ డివిజన్ వార్డు కౌన్సిలర్ సిపిఎం పార్టీ నాయకులు గుదే మల్లయ్య మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీలో ముత్తగూడెం గ్రామానికి సంబంధించిన నిధులను విడుదల చేయాలని, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్కూల్స్ సబ్ సెంటర్లు మరియు అంగన్వాడీ కేంద్రాలను మరింత అభివృద్ధి చేసే దానికోసం నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి రేగళ్ల రామన్న, మండల నాయకులు కుమ్మరి కుంట్ల శ్రీను, గ్రామ నాయకులు బండారు శివకృష్ణ, రొట్టె మాల్సూర్, పోరెల్లి రాములు,గుది గుండా రామలింగం, బాలియా గోపయ్య, గద్దె భాస్కర్, నాగేశ్వరరావు, పొన్నం సంగయ్య, జానయ్య, బూసి తదితరులు పాల్గొన్నారు.





# సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామానికి చెందిన మేడమోని రమణికి కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్‌ను గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేస్తోందన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో గ్రామంలోని పలువురు పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్ మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి రఘుపతి, మాజీ ఉపసర్పంచ్ చెన్నకేశవులు, వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్, శారద, కాంగ్రెస్ నాయకులు శ్యామ్లాల్, వెంకటయ్య, పెంటయ్య, శ్రీశైలం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.ద

# ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు అరుణ్ జీ మృతి కి ప్రజానాట్యమండలి సంతాపం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:-** ప్రజానాట్యమండలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉద్యమంలో సుదీర్ఘకాలం పాటు ప్రజా కళాకారుడిగా ప్రజానాట్యమండలి నాయకుడిగా పనిచేసిన అరుణ్ జీ మృతిపట్ల ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు ఈ మేరకు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్ జిల్లా ఉపాధ్యక్షులు కే నరేంద్ర జిల్లా నాయకులు అమరావతి గోపాలరావు తదితరులు ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఉద్యమంలో చాలా చురుకైన పాత్రను పోషించి ప్రజానాట్యమండలి ఉద్యమ అభివృద్ధికి కృషిచేసిన అరుణ్ జి గారు ఈరోజు అనారోగ్యంతో మరణించారు వారి సేవలు మరువలేనివని వారిని ఆదర్శంగా తీసుకుని ప్రజా కళాకారులు పనిచేయాలని వారికి ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ వైపు నుండి తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు.




# కేంద్రానివి కుట్రపూరిత రాజకీయాలు

**ఓట్ల తొలగింపుతో కాంగ్రెస్‌ను దెబ్బతీసే కుట్ర**

**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధ్వజం**

**రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని వెల్లడి**




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ, ఓట్ల తొలగింపు పేరిట కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు కుట్రపూరిత రాజకీయాలకు ఒడిగడుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పీఏసీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కో ఇన్ చార్జి సచిన్ సావంత్ హాజరయ్యారు. స్థానిక పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డి ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ అనే ప్రక్రియను అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీతో కలిసి భాజపా కుట్రలు చేస్తోందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల ఓట్లే లక్ష్యంగా సుమారు 67 నుంచి 68 లక్షల ఓట్లను తొలగించేందుకు శ్రీకారం చుట్టడమే కాకుండా, మరో 70 లక్షల ఓట్లను గాలిలో పెట్టి ఓటర్లను గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు. ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు రాబోయే 4-5 రోజుల్లో బూత్ స్థాయి కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కనబెట్టి, ప్రతిపక్షాలు నెలకు రూ.4 నుంచి 5 కోట్లు ఖర్చు చేస్తూ సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని శ్రేణులంతా సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి అత్యధిక స్థానాలను గెలుచుకుని, రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే కాంగ్రెస్ శ్రేణుల ప్రధాన లక్ష్యమని పొంగులేటి స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదు చేయాలి**

**కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్ఓలతో) ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 2002 ఓటరు జాబితా ఆధారంగా మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి, ప్రభుత్వం జారీ చేసిన 11 రకాల అధికారిక ధ్రువపత్రాల్లో సంబంధిత ఆధారాలను స్వీకరించి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై ఆయన అధికారులకు వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 910 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. 2002 ఓటరు జాబితా ఆధారంగా మ్యాపింగ్ కాని ఓటర్లు 13,216 మంది ఉన్నారని పేర్కొన్నారు. అలాగే పేర్లు, తల్లిదండ్రుల పేర్లు తదితర వివరాల్లో తేడాలు ఉన్న అనామలీస్ జాబితాలో 1,02,635 మంది ఉన్నారని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీవోలు, తహసీల్దార్లతో ప్రత్యేకంగా సమావేశమై ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్‌మాట్లాడుతూ........ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల జాబితాలో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని, ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్లు,వివరాల్లోని వ్యత్యాసాలు గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు,వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై, పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. ఓటర్లకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించి, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హాజరయ్యేలా చూడాలని సూచించారు.ఓటర్ల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ చేపట్టాలన్నారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండేలా చూడాలని సూచించారు. మ్యాపింగ్, నోటీసుల జారీ, క్లెయిమ్‌లు-- అభ్యంతరాల పరిష్కారం వంటి ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ,నిర్ణీత కాలపరిమితిలో ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. 2002 ఓటరు జాబితాలో మ్యాపింగ్ కాని వారు, అనామలీస్ జాబితాలో ఉన్న వారికి నోటీసులు జారీ చేసి, వారు సమర్పించే భారత ఎన్నికల సంఘం ధ్రువీకరించిన 11 రకాల ప్రభుత్వ ధ్రువపత్రాలను పరిశీలించాలని సూచించారు. సంబంధిత ఆధారాల ఆధారంగా ఆన్‌లైన్ జనరేషన్, డిజిటలైజేషన్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే రాజకీయ పార్టీల ప్రతినిధుల సహాయ సహకారాలను తీసుకుని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి చేన్నయ్య, ఆర్డీవోలు తాహసిల్దార్లు తదితరులు హాజరయ్యారు

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**నల్లమల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న అర్హులైన చెంచు గిరిజనులందరికీ ఓటు హక్కు కల్పించాలి**

**ఓటర్ల జాబితా సవరణలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అవసరం**

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎలక్టోరల్ రోల్ పరిశీలకుడు సురేంద్రమోహన్ సమీక్ష**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని భారత ఎన్నికల సంఘం నాగర్‌కర్నూల్ జిల్లాకు నియమించిన జిల్లా ఎలక్టోరల్ రోల్ పరిశీలకుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాను సందర్శించిన జిల్లా ఎలక్టోరల్ రోల్ పరిశీలకుడు కే. సురేంద్రమోహన్ ముందుగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌తో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, జిల్లాలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, ఓటర్ల వివరాల పరిశీలన, క్షేత్రస్థాయిలో సేకరిస్తున్న సమాచారం, ఓటర్ల జాబితాకు సంబంధించిన అభ్యంతరాలు, క్లెయిమ్‌లు తదితర అంశాలపై పరిశీలకుడు రాజకీయ పార్టీల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను పరిశీలకుడికి వివరించారు. జిల్లాలోని సంబంధిత నియోజకవర్గాల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో అధికారుల ద్వారా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా పరిశీలన, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం తదితర అంశాలను పరిశీలకుడికి వివరించారు. ఈ సందర్భంగా కే. సురేంద్రమోహన్ మాట్లాడుతూ...., ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, కచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, అర్హులైన ప్రతి ఓటరుకు హక్కు కల్పించే విధంగా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజలకు ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం ప్రధాన బాధ్యత అని పరిశీలకుడు తెలిపారు.



ఓటర్ జాబితాలో తమ పేరు నమోదై ఉందో లేదో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా ఓటర్ జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకుండా క్షేత్రస్థాయిలో ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచు గిరిజనులందరికీ ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే చెంచు కుటుంబాలను గుర్తించి, ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరి వివరాలను సేకరించి, వారి పేర్లు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో చెంచు గిరిజనులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన సహకారం అందించాలని కోరారు. నల్లమల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న అర్హులైన చెంచు గిరిజనులందరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా, వారు ఓటు హక్కును సులభంగా వినియోగించుకునేలా వారి నివాస ప్రాంతాలకు సమీపంలోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే చెంచు గిరిజనులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోకుండా, వారి నివాస ప్రాంతాలు, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అందుబాటులో ఉండే ప్రదేశాల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి వచ్చే క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి, సంబంధిత ఆధారాలను పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయం తీసుకోవాలని కే. సురేంద్రమోహన్ సూచించారు. ఏ ఒక్క అర్హుడైన ఓటరుకు అన్యాయం జరగకుండా, అదే సమయంలో అనర్హుల పేర్లు జాబితాలో కొనసాగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ...., ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని, ప్రతి దశలోనూ అవసరమైన పర్యవేక్షణ చేపడుతున్నామని, ఓటర్ల జాబితా సవరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు ఓటర్ జాబితా సవరణలకు సంబంధించిన దరఖాస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాలను ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలని సూచించారు. వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సవరణలు, మార్పులు, చేర్పులు లేదా తొలగింపులకు సంబంధించి నిర్ణీత దరఖాస్తులను సమర్పించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా సవరణల ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల స్థాయి నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి వరకు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సైతం ఓటర్ జాబితా సవరణలు, దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా తమ పరిధిలోని ఓటర్ల జాబితాను పరిశీలించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన సూచనలు, అభ్యంతరాలను అధికారులకు అందించాలని కోరారు. ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి వచ్చే ప్రతి అభ్యంతరాన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని బీఎల్‌వోలు, బీఎల్ఏలతో మండల స్థాయిలో ప్రత్యేక సమావేశాలను నిర్వహించి, ఓటర్ జాబితా సవరణలు, దరఖాస్తుల స్వీకరణ, ఓటర్ల నమోదు ప్రక్రియపై మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధు కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్పందిస్తూ.. రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలను పరిగణనలోకి తీసుకుని జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వారీగా బీఎల్‌వోలు, బూత్ స్థాయి అధికారులతో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై బీఎల్‌వోలు, బీఎల్ఏలకు స్పష్టమైన అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదయ్యేలా సమన్వయంతో పనిచేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి చెన్నయ్య, ఆర్డీవోలు, బన్సీలాల్, అర్చన, యాదగిరి, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బాలకృష్ణ, హబీబ్, రాజేందర్, ఎండి హుస్సేన్, నరసింహ విష్ణు, నాగేందర్ గౌడ్, రామకృష్ణ ఎన్నికల సూపరింటెండెంట్ రవికుమార్, డిటి కల్పన తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల నేతకూలీల పెంచుటపై మాస్టర్ వీవర్స్ తక్షణమే స్పందించాలి

**చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరిపెల్లి లక్ష్మయ్య**

**సంస్థాన్ నారాయణపురంశీ, క్రైమ్ మిర్రర్ :-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరిపెల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో చేనేత కార్మికుల నేత కూలీలు పెంచుట వారి సమస్యలపై బుధవారం కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ చేనేత కార్మికుల కష్టాలను తగ్గించాలంటే ముందుగా వారికి శ్రమకు తగిన వేతనం అందాలి. పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా కూలీ రేట్లను పెంచాలి.చేతిలోని నూలుపోగులతో అందమైన చీరను నేసే చేనేత కార్మికుడి జీవితం మాత్రం అంత అందంగా లేదు. గత 6 సంవత్సరాల క్రితం చేనేత మగ్గాల కూలీలు స్వల్పంగా మాత్రమే పెంచడం జరిగింది. కానీ, ప్రస్తుతం మార్కెట్లో లభించే అన్ని వస్తువుల ధరలు, నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిన కారణంగా మగ్గం నేసేటటువంటి చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ వారి జీవనం అతికష్టంగా మారింది. ప్రస్తుతం చేనేత కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒక్కో చీరకు కనీసం 500/- రూపాయలు పెంచగలరని ఏ విషయంపై మాస్టర్ వీవర్స్ తక్షణమే స్పందించి చేనేత కార్మికులు నేసే చీరల నేతకూలి పెంచుతారని కార్యవర్గం మాస్టర్ వీవర్స్ కోరింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సింగం కృష్ణ కార్యదర్శి విడెం సాయికిషోర్ సహాయకార్యదర్శి గంజి అంజయ్య సభ్యులు



సంగిశెట్టి నరేష్ గంజస్ రాఘవేంద్ర మాకం అంజయ్య దోర్నాల అంజయ్య దోర్నాల దాసు మాకం రామకృష్ణం కర్నాటి నరేష్ కర్నాటి నవీన్ కుమార్ వీడెం వెంకటేశం దోర్నాల బిక్షపతి పాల్గొన్నారు

# ఆహార భద్రత చట్టం అమలులో నిర్లక్ష్యం వద్దు

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందాలి**

**రేషన్ దుకాణాలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాల్లో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి తనిఖీలు**




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** జాతీయ ఆహార భద్రత చట్టం 2013ను పకడ్బందీగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆహార భద్రత, పోషకాహారం, మాతృత్వ ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎక్కడైనా లోపాలు, అవకతవకలు, నిర్లక్ష్యం కనిపిస్తే వాటిని తక్షణమే సరిదిద్దాలని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, శారదా లతో కలిసి బుధవారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా 2వ నెంబర్ గల రేషన్ దుకాణం, బాలుర ఉన్నత ప్రభుత్వ పాఠశాల, హనుమాన్ నగర్, సుభాష్ నగర్ లో గల అంగన్‌వాడీ కేంద్రాలు, మాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, మరియు కళాశాల  సందర్శించి అక్కడ ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ....., ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, వాటి ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చూడటం అధికారుల బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా ఆహార భద్రతకు సంబంధించిన పథకాల అమలులో ఎలాంటి లోపాలకు తావులేకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రతి ఒక్క విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ లబ్ధిదారులకు అందుతున్న బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల పంపిణీ విధానాన్ని అధికారులు క్రమం తప్పకుండా పరిశీలించాలని గోలి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. రేషన్ దుకాణాల్లో సరుకుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ వివరాలు, లబ్ధిదారుల జాబితాలను తనిఖీ చేయాలని అన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క కుటుంబం కూడా ఆహార భద్రత ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాలని, రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో నేరుగా తెలుసుకోవాలని, ఫిర్యాదులు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చైర్మన్ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందేలా చూడాలని అన్నారు. వంటశాలల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, వంట విధానం, తాగునీటి సౌకర్యం తదితర అంశాలను అధికారులు తరచూ పరిశీలించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు పరస్పరం ముడిపడి ఉన్నందున పాఠశాలల్లో పోషకాహారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులకు అందుతున్న భోజనంపై పాఠశాల స్థాయిలోనే కాకుండా సంబంధిత శాఖల అధికారులు కూడా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార సేవలను ఫుడ్ కమిషన్ చైర్మన్ పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిమాణం, పంపిణీ విధానం, లబ్ధిదారుల హాజరు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలని సూచించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాలను నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. గర్భిణులు, బాలింతలకు అందాల్సిన పోషకాహార సేవల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ ఆహార భద్రత చట్టం 2013లోని సెక్షన్ 4(బి) కింద గర్భిణులు, బాలింతలకు కల్పించాల్సిన మాతృత్వ ప్రయోజనాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గోలి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. అర్హత ఉన్న ప్రతి మహిళకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించాలని, క్షేత్రస్థాయి సిబ్బంది లబ్ధిదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, ఆరోగ్య సేవలు సమర్థవంతంగా అమలు కావడానికి వైద్య, మహిళా శిశు సంక్షేమ, పౌరసరఫరాల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందాల్సిన సేవల్లో శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా నిర్వహించడంతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను నిరంతరం తనతో పాటు జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత శాఖల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.చేన్నయ్య జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, రేషన్ దుకాణాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను దృష్టికి తీసుకువచ్చారు. కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, శారదా లు ఉదయం  కల్వకుర్తి లో సందర్శించిన సందర్భంలో ఫుడ్ కమిషన్, చైర్మన్ కమిషన్ సభ్యులు గుర్తించి లోటుపాట్లపై ఆయా శాఖల వారీగా సమీక్షించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు కనిపించే గుడ్లు నాసిరకం సరైన బరువుతో ఉండడం లేదని అధికారులు స్పందించి విద్యార్థులకు అందించే గుడ్లు నాణ్యత ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమిషన్ గుర్తించిన సమస్యలను జిల్లాలో చిన్నారులకు నాణ్యమైన గుడ్లను అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి చేన్నయ్య, దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, ఇన్చార్జి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి హైదర్ అలీ ఖాన్, సివిల్ సప్లై డి ఎం రాజేందర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పాండు,  విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పేదరికం అడ్డంకి కాదు.. ప్రతిభే ఆయుధం!

**'కాకా' ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ**

**మందమర్రి, ఆగస్టు 19 (క్రైమ్ మిర్రర్):** పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదని.. పట్టుదలతో చదివితే ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మందమర్రి ప్రాంత యువతకు పోటీ పరీక్షల్లో ఉచిత శిక్షణ అందించాలనే ఉద్దేశంతో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'కాకా ఫ్రీ కోచింగ్ సెంటర్'ను బుధవారం వారు ప్రారంభించారు.

**ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల యువతపై ఖరీదైన కోచింగ్ భారం పడకూడదనే ఉద్దేశంతో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని కష్టపడి చదివి విజయంగా మలుచుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు నైపుణ్యాభివృద్ధి, ప్రత్యేక శిక్షణ ద్వారా ప్రైవేటు రంగంలోనూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

**యువతకు కావాల్సింది కెరీర్.. కేసులు కాదు**

ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ సాధనలో 'నీళ్లు, నిధులు, నియామకాలు' ప్రధాన ఆకాంక్షలని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యతగా పేర్కొన్నారు.మందమర్రి నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని, తద్వారా తమ కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాకా ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఎస్ పి ఎస్ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ వాల్ పోస్టర్ లను ఆవిష్కరించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్ చేతుల మీదగా ఖమ్మం జిల్లా ఎస్ పి ఎస్ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ వాల్ పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ నాగమణి ఆర్ పద్మ  ఖమ్మం జిల్లా ఎస్ పి ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల మమత ఖమ్మం జిల్లా ఎస్ పి ఎస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కరిష జగదీష్ ఖమ్మం జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు పి వెంకటేశ్వర్లు ఎస్ రాధ  ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు జి నాగేంద్ర  ఖమ్మం జిల్లా కమిటీ సహాయ కార్యదర్శిలు ఎస్.కె సైదాబీ  జి కళ్యాణి  ఖమ్మం జిల్లా ఎస్ పి ఎస్ కమిటీ సభ్యులు బి అరుణమ్మ  ఏ శ్రీను  నాగరాజు వెంకన్న  రామకృష్ణ శ్రీను జి లక్ష్మి  సుజాత  భాగ్యమ్మ రమాదేవి,  కార్మికులు  పాల్గొన్నారు .